## మన లక్ష్యం ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా ఉంచవలెనని ర్యాలీ నిర్వహించి




స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా కావలి పురపాలక సంఘ కమీషనరు గారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలకు "హ్రీశ్రీఖర్అఎ-ఖీతీవవ హ్ఘ్వ (ప్రాస్టిక్ రహిత రాష్ట్రం)" మన లక్ష్యం ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా ఉంచవలెనని ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించి మరియు అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. సదరు కార్యక్రమము నందు మున్సిపల్ సిబ్బంది, శానిటరి సెక్రటరీలు, మేస్త్రీలు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కమీషనరు వారి కార్యాలయము
కావలి పురపాలక సంఘము

## ప్రయత్నం!

ఎవరికీ బయపడకు
తెలివి తేటలు అనేవి
ఎవడబ్బా సొత్తు కాదు
ఎవడి మీద ఎవడు
బ్రతకడం లేదులే
ఇక్కడ అందరూ సమానమే
నీకేమి అధికారం ఉంది
పెత్తనం చెలాయించడానికి
అసలు నువ్వెవరు?
గతాన్ని వదిలేయ్ నేస్తమా!
జీవితం అత్యంత విలువైనది
ప్రాణం పోతే తిరిగిరాదు
రేపు అనేది నీకు
మంచి భవిష్యత్తు ఉంటుంది
బ్రతికితే సింహంలాగా బ్రతుకు
ఇంకొకరికి బాగుకోసం
కుక్కలా ఎదురు చూడకు
అజ్ఞానంతో మెలుగుతూ
గొర్రెలా తలలాడించకు
ఆశలు పెంచుకోవడం కాదు
అవకాశాలు అందిపుచ్చుకో!
నిరాశ పడడం కాదు
ప్రయత్నించడం నేర్చుకో!
అడుగు ముందుకు వేస్తేనే
పయనం
అడ్డంకులను తట్టుకుంటేనే
విజయం.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



## కార్యాలయపు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించుట జరిగినది




రోజు అనగా తేది. 16-05-2026న కావలి పట్టణ పరిధిలోని ఉదయగిరి బ్రిడ్జి క్రింద ఇరువైపుల రోడ్డు నందు ప్రజా రవాణాకు మరియు అంబులెన్సులు పోవుటకు అంతరాయము కలిగించుచున్న షాపులను ఈ కార్యాలయపు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించుట జరిగినది మరియు ఉదయగిరి బ్రిడ్జి క్రింద ఇరువైపుల రోడ్డు మార్జిన్ల నందు షాపుల యజమానులు ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారములు నిర్వహించవలెనని తెలియజేయడమైనది.

కమీషనరు వారి కార్యాలయము
కావలి పురపాలక సంఘము

## కారంపూడి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆర్యవైశ్య ప్రముఖులు టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు



**విజ్ఞాన్ దినపత్రిక మణికుమార్ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం :** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం పిలుపు మేరకు శనివారం ఆర్యవైశ్య ప్రముఖులు టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కారంపూడి ఆర్యవైశ్యులు. ముందుగా టీజీ వెంకటేష్ దంపతులు కు గోత్రనామాలతో ఆశీర్వచనాలు చేసిన వేద పండితులు సాగి మణికంఠ శాస్త్రి.అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త రాజకీయ దురంధరుడు మాజీ రాజ్యసభ సభ్యులు మరియు మాజీ మంత్రి ఆర్యవైశ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న టీజీ వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్విఆర్ కృష్ణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు సముద్రాల పవన్ సాయి ఆర్యవైశ్య నాయకులు ఊటుకూరి రాము, కొమ్మూరి కిషోర్, ఆతుకూరి గోపి, భవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కంభంపాటి సత్యనారాయణ,కర్నాటి మహేష్, చేపూరి రవీంద్ర, బచ్చు గురు సైదారావు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్లిక్ భూతాన్ని తరిమి..భావితరాలకు ఆరోగ్యానిద్దాం...

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు...




**ఒంగోలు మే 16 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో:** మన ఇంటి నుంచి, మన నగరం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని తెలిపారు.ఒంగోలు నగరంలోని కొత్త మార్కెట్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జనార్ధన్ పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యానికి మరియు పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు.గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని జనార్ధన్ తెలిపారు.ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, గోపాలపురం శాసనసభ్యులు వెంకట రాజు , కమిషనర్ వెంకట కృష్ణయ్య , కూటమి పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నడం జరిగినది.



## వర్చువల్ గా మహానాడు సీఎం అడుగుజాడల్లో నడుద్దాం- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**. మంగళగిరిలో హైబ్రీడ్ పద్దతిలో మహానాడు నిర్వహించబోతున్నాం.**
**- ఎన్టీఆర్ భవన్ నుండి వర్చువల్ గా మహానాడు.**
**-రాష్ట్ర అభివృద్దే లక్ష్యం సిఎం నిర్ణయం.**
**- ప్రధాని మోదీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు.**
**-రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లష్టర్ల ద్వారా మహానాడు నిర్వహించుకోబోతున్నాం.**
**- రాబోవు రోజుల్లో సీఎం ను కోవూరుకు తీసుకువస్తాం..ప్రశాంత్ రెడ్డి.**



ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు చేపట్టాలి అనే ఒక్కో ఒక్క ఉద్దేశంతో ప్రధాని అడుగు జాడల్లో నడుస్తున్నటువంటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వచ్చారని,..మన రాష్ట్రం నుంచే పొదుపు ఉద్యమం మొదలు అవ్వాలి అనే ఆలోచన చాలా గొప్పదిని కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు..శనివారం నెల్లూరు నగరం లోనిఎమ్మెల్యే కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం లో కాని రాష్ట్రం లో కాని సంక్షోభం ఏర్పడుతుందని ఆలోచన వస్తే ఆ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని కాపాడుకునే పరిస్థితి లో ప్రజల యొక్క సంక్షేమాన్ని కోరి, మొట్ట మొదటిగా స్పందించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు ని,ఆ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు...ప్రస్తుత తరుణంలో దేశం లో జరుగుతున్న అనేక పరిస్థితులను రాబోయే సంక్షోభాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ ముందస్తు గా ప్రజా ప్రయోజనాల కోసం దేశ అభివృద్ధి కోసం తీసుకున్న ముందుస్తు పొదుపు చర్యలు చేయాలి అనే ఆలోచనా విధానం మన దేశానికి ఎంత గానో ఉపయోగం అన్నారు..మన రాష్ట్ర ఉపయోగాలను మన రాష్ట్ర అభివృదే లక్ష్యం గా పనిచేసే మన సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఎప్పుడు దేశానికి ఆదర్శం గా నిలవటం లో ముందుంటారు అని ఈ సందర్భంగాతెలియజేసారు.రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం అనేక విషయాలని దృష్టిలో పెట్టుకొని పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వర్చువల్ గా చేయాలి అని నిర్ణయం తీసుకోవటం ముఖ్యమంత్రి దార్శనికత స్పష్టంగా తెలియజేస్తుందన్నారు... చెప్పడమే కాదు ఆచరించడం కూడా సీఎం గొప్పతనం అన్నారు..నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలో మహానాడు నిర్వహించాలి అని నిర్ణయం తీసుకున్న తర్వాత పసుపు పండుగ చేసే బాగ్యం మాకు దక్కినందుకు జిల్లా నాయకులు అందరం చాలాసంతోషించామన్నారు..ఐనప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సీఎం తీసుకున్న నిర్ణయాన్ని తాము అందరం పాటిస్తున్నామన్నారు..పొదుపు చర్యలో భాగంగా మహానాడు ను హైబ్రిడ్ పద్దతిలో పొదుపు మహానాడు గా జరపాలని మన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల మైన తాము అంతా ఏకీభవిస్తున్నామన్నారు...నెల్లూరులో మూడు రోజులు నిర్వహించ తలపెట్టిన మహానాడు స్థానంలో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 27,28 తేదీల్లో మహానాడు హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించుకోబోతున్నామన్నారు.. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భవన్లో స్టేజ్ ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లష్టర్ల లలో స్క్రీన్ లు ఏర్పాటు చేసుకొని మహానాడు ను పొదుపు మహానాడు గా నిర్వహించుకోబోతున్నామన్నారు..ఎన్టీఆర్ భవన్ నుండి పొలిట్ బ్యూరో సభ్యులు అలాగే నియోజకవర్గం నుంచి ఆన్లైన్ విధానంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు మహానాడు కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు..తీర్మానాలతో,సహా ఇతర అన్ని అంశాల్లోనూ మహానాడు విధానాలను పాటిస్తూ నిర్వహించుకోబోతున్నామన్నారు..తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అందరూ అధిష్టానం సూచనల మేరకు మహానాడు లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు..రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా లో మహానాడు నిర్వహించాలి అని చెప్పిన గత 15 రోజుల నుండి నెల్లూరు జిల్లా నాయకులు, కార్యకర్తలు కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తమ బాధ్యతగా బావించి నిరంతరం కష్టపడి పని చేసిన అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు..మహానాడు నిర్వహణకు జాతీయ తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు యువనాయకులు నారా లోకేష్ ఎప్పుడు అవకాశం కల్పించిన మేము అందరం సంసిద్ధంగా ఉంటాము అని తెలియజేసుకుంటున్నామన్నారు.మహానాడు కోవూరులో నిర్వహించ కుంటున్నా మని నియోజక వర్గ ప్రజలు ఎంతో సంతోషించారన్నారు..రాబోవు రోజుల్లో సీఎం చంద్రబాబు నాయిడు ని ను కోవూరుకు తీసుకువస్తామన్నారు.. అదే విధంగా కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తామన్నారు...

## ప్లాస్లిక్ భూతాన్ని తరిమి...భవితరాలకు ఆరోగ్యానిద్దాం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

/శ్రీసత్యసాయి జిల్లా రిపోర్టర్ : మన ఇంటి నుంచి, మన గ్రామ నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని అన్నారు. చెత్త మీద పన్ను రద్దు చేసి, అదే చెత్తతో సంపద





సృష్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడిదన్నారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి, గ్రామాల్లో పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ఇళ్లోకి, గ్రామాల్లోకి ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు. మన భావితరాలకు ఆస్తులతో ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి షాపు వద్ద మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలిపే ప్లేక్సీలు, స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక రోగాలతో మనుషుల ప్రాణాల పోవడంలో ప్లాస్టిక్ తో పాటు అతిగా ఎరువుల వాడకం కూడా కారణమని ఆమె తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ మంచి డిమాండ్ ఉందని, తద్వారా అధిక లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. జంక్ ఫుడ్ కారణంగా క్యాన్సర్ వ్యాపిస్తోందని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇటువంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉంచాలని ఆమె సూచించారు. చెత్తను ఎక్కడి పడితే అక్కడ పడేయకుండా, ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలన్నారు. స్వచ్ఛ పెనుకొండ బాధ్యత పట్టణ ప్రజలందరిదీనని స్పష్టంచేశారు. అనంతరం గాంధీ సర్కిల్ లో మానవ హారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉంటామని మానవ హారంలో పాల్గొన్నవారితో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. నడిచి... రోడ్డుపై చెత్త ఏరివేసి... నా దేశం - నా బాధ్యత కింద ప్రతి ఒక్కరూ పొదుపు మంత్రం పాటించాలని పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు మాటలను మంత్రి తూచ తప్పకుండా పాటించారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నిర్వహించిన స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి సవిత తన క్యాంపు కార్యాలయం నుంచి నడుచుకుంటూ వెళ్లి పాల్గొన్నారు. ఎటువంటి వాహన శ్రేణిని వినియోగించకుండా, మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పాల్గోనడంపై సర్వత్రా అభినందనలు వ్యక్తమయ్యాయి. అంతకుముందు పట్టణంలోని షాపులు, తోపుడు బండ్ల వద్దకు గుడ్డతో తయారు చేసిన క్యారీ బ్యాగ్ లను అందజేశారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు కాటన్ వస్త్రాలతో తయారు చేసిన క్యారీ బ్యాగులివ్వాలని సూచించారు. అనంతరం షాపుల ఎదుట పడివున్న చెత్తను మంత్రి సవిత స్వయంగా తీసి, డస్ట్ బిన్ లో వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేయకపోతే భావితరాల భవిష్యత్తు శున్యం...

ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ ...





**సంతనూతలపాడు నియోజకవర్గం మే 16 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్వచ్ఛ గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామం, గ్రీన్ ఆంధ్ర సందర్భంగా ఈరోజు సంతనూతలపాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్.గ్రామంలో పర్యావరణ కాపాడుకుందాము అంటూ ఎమ్మెల్యే మొక్కలను నాటారు.చెత్తను స్వయంగా ఎమ్మెల్యే ఊడ్చి పరిశీరాలను శుభ్రం చేసారు.అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వస్తువులను దూరంగా ఉంచాలని వీలైనంతవరకు జ్యూట్ బ్యాగులు, కాగితపు సంచీలు వాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.తద్వారా భవిష్యత్ తరాలను కాపాడిన వారమవుతామని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కు నో చెప్పండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, గ్రామ నాయకులు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లిఖార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



- అమ్మవారికి బెజవాడ కనకదుర్గమ్మ దేవస్థానం సారె సమర్పించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞాన్ దినపత్రిక బుచ్చిరెడ్డిపాలెం రిపోర్టర్ బుచ్చిరెడ్డిపాలెం మండలం జోన్నవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లిఖార్జున స్వామి సమేత కామాక్షి తాయీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి.అందులో బాగంగా శనివారం నిర్వహించిన కళ్యాణ వేడుకలలో కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రెడ్డి పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ బ్రహ్మోత్సవాలలో విజయవాడ లో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం నుండి శ్రీ మల్లిఖార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారికీ అక్కడి మర్యాదలతో వచ్చిన శాశ్వత సారే ను అమ్మవారికి ఎమ్మెల్యే సమర్పించారు..ఆలయ చైర్మన్ తిరుమూరి అశోక్ రెడ్డి, వేద పండితులు ,పాలకమండలి సభ్యులు మేళ తాళాలతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కి విజయవాడ నుండి వచ్చిన దేవస్థానం పాలకమండలి సభ్యులు , వేద పండితులకు ఇతర అధికారులకు వారు ఘన స్వాగతం పలికారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు..కళ్యాణ మూర్తుల ఉత్సవంలో భక్తులతో కలసి ఆమె పాల్గొన్నారు.. ప్రజలందరి పై అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని ఆమె కోరారు కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు , కూటమి నాయకులు,దేవాలయ అధికారులు పాల్గొన్నారు.. భక్తుల హరనామస్మరణ మధ్య కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు..

## స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి -- ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత..!




**వింజమూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 16న :** వింజమూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. పరిశుభ్రమైన సమాజ నిర్మాణమే ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన పరిసరాల పరిశుభ్రతపై కనీస బాధ్యత మరియు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన ఇల్లు, వీధి, గ్రామం, పట్టణం పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత స్థాయిలో మార్పు ప్రారంభమైనప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, ప్రతి మూడవ శనివారం రాష్ట్రంలోని ఏదో ఒక నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చూపిస్తున్న మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలంతా తమ గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతాయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని, ఆరోగ్యవంతమైన మరియు పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,